'తెల్లవారవచ్చె
తెలియక నాసామి
మళ్లీ పరుండేవు లేరా -
మళ్లీ పరుండేవు లేరా
మళ్లీపరుండేవు మసలుతూ వుండేవు
మారాము చాలింక లేరా -
మారాము చాలింక లేరా...'

ప్రక్క కాటేజి మంచి మామ్మగారి నోట మధురంగా పలుకుతూన్న పాట అల్లన మెల్లన తక్కుతూ తారుతూ వచ్చి, తన చెవులకు సుతిమెత్తగా సోకుతూంటే - దుప్పటి ముఖం మీదకు లాక్కుంటూ అటు దొర్లబోయిన వాడల్లా ఆగి, ప్రయత్న పూర్వకంగా కళ్లు తెరచి, వాచీ చూసుకున్నాడు చక్రవర్తి. నాలుగు గంటల ముప్ఫయి నిముషాలు చూపిస్తోంది రేడియమ్ డయల్ వాచీ.

ఒక్కసారి ఒళ్లు విరుచుకుని, దుప్పటి గుండెల క్రిందకు లాక్కుని, చెవులప్పగించి శ్రద్ధగా పాటంతా విన్నాడు. ఒళ్లు పులకించి, ఏదో అనిర్వచనీయమయిన హాయిగా వుంది.


మళ్లీ పాడుతూన్నారు మామ్మగారు - భూపాళ రాగంలో, రవ్వంత ఉడికిస్తున్నట్లుగా కూడా. అంటే, ఆమె ఎంత ప్రయత్నిస్తున్నా ఆమె ముద్దుల కొడుకు కిష్టయ్య నిద్ర లేవడం లేదన్న మాట.

'గోవిందాయుని నిన్ను గోపికలందరూ గొల్లవాడందరు లేరా
వల్లని మాపులు తెల్లని నామము వల్లని నాసామి లేరా...'

ఇంకా లేచినట్లులేదు అతగాడు - ఈసారి మరింత ప్రేమ కురిపించారావిడ-

'మాధవాయుని నిన్ను యాదవులందరూ
మన్నించు చున్నారు లేరా
మందర గిరిధర మణి భూషణ ధర సుందర
రూపుడ లేరా...'

ఏ మహాను భావుడు వ్రాశాడో గాని, సుమధుర మయిన ఈ సాహిత్యం మామ్మగారి నోట మరీ మధురంగా పలుకుతూంటే చక్రవర్తి మనసు అలా అలా.




# తల్లి గోదావరి

## తులసి బాలకృష్ణ

తేలిపోయింది. కిష్టయ్య లేచినట్లున్నాడూ, మామ్మగారు సంబరంగా, "అదీ నా బంగారు కొండంటే అల్లా వుండాలి" అంటున్నారు.

అలవోకగా నవ్వుకున్నాడు చక్రవర్తి.

'కిష్టయ్య ఒక విధంగా చాలా అదృష్టవంతుడు' అనుకుంటూ, ప్రక్కకు ఒత్తిగిల్లిన చక్రవర్తి మనస్సు రెండు రాత్రులు ముందుకు మళ్లింది.

* * *

రాత్రి - రాల్తున్న కాటుకలా...

సమయం - ఎనిమిదిన్నర. సన్నగా వాన కురుస్తోంది.

మేడమీద వరండాలో తన రూము ముందు నిల్చుని, సిగరెట్ తాగుతున్నాడు చక్రవర్తి. కాటేజీ వరండాల్లో అక్కడక్కడా లైట్లు వెలుగుతున్నాయి. వరండాలు దాటి కాంతి బయటకు పడుతూన్న చోట్ల చినుకులు - రాల్తున్న బంగారు సూదుల్లా భాసిస్తు న్నాయి. తడి కొబ్బరి మట్టలు గాలికి వూగినప్పుడల్లా, చిన్నచిన్న తుంపరలు ఝల్లున ముఖాన పడినప్పుడు ఒళ్లు జలదరిస్తోంది.

మెత్తని వాన చప్పుడు, కప్పల బెకబెకలు, అప్పుడప్పుడు రిక్షా మువ్వల ధ్వని, ఎక్కడో దూరంగా ఎవడో తాగుబోతు కేకలూ తప్ప వేరేగా అతని ఆలోచనలని మళ్లించగలిగే ధ్వనులేవీ లేవు. చక్రవర్తి మనస్సంతా ఆందోళనగా, అస్తవ్యస్తంగా వుంది -

'మనిషి కొరకు మనసు కొరకు - తుదివరకు నీకు నేనను తోడు కొరకు వెదకితిని, యాచించితిని, అలసిపోతిని - కావలె నాకట విడుపు'

చేతులు కట్టుకుని, స్తంభానికి జేర్లపడి, చీకట్లోకి చూస్తూ అస్థిమితంగా గొణుక్కున్నాడు. ఎంత వద్దనుకున్నా కళ్లముందు పదేపదే అదే దృశ్యం...తల్లి, భార్య, కొడుకూ...ముగ్గురూ మూడు వైపులా నిలబడి, తన కంఠానికి వుచ్చులు వేసి, మూడు దిక్కులకూ బలంగా లాగుతున్నట్లు, కంఠనాళాలు చరిగిపోతున్నట్లు, తను ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు...మైగాడ్!

కంట నీరు చిమ్ముతుండగా 'నన్ను విడువుడు - ఒక్కసారి నన్ను విడిచినంత నేనే కాంత యవని కాభ్యంతరాన వెక్కివెక్కి రోదింతును' అని గొణుక్కుంటూ, వరండాలో పచార్లు చేయసాగాడు. ఎంతో బాధని, మధనని అనుభవించే సున్నిత హృదయాలు రవ్వంత ఉపశాంతికి పలవరించడానికి నాలుగు మాటల్ని ప్రసాదంగా తమ కవితల్లో అందించిన మహాకవుల రూపాలు అతని కళ్లముందు అస్పష్టంగా సాక్షాత్కరించాయి.

తల్లి, భార్య, కొడుకు-ముగ్గుర్లో ఏ ఒక్కరూ తన మనసుని దోచుకోలేకపోయారు. తన తెలివితేటలు, చదువు, పేరు ప్రతిష్టలూ ఏవీ ఈ ముగ్గుర్నీ తన అదుపులో వుంచలేక పోయాయి-

'గొప్ప సైకియాట్రిస్ట్‌గా పేరు గడించుకున్న డాక్టరే చక్రవర్తి తన స్వంత వాళ్లనే మార్చలేకపోతు న్నాడు'- బాధగా, విరక్తిగా, అసమర్థుడిలా నవ్వుకున్నాడు చక్రవర్తి.

తల్లి-తనకు పెళ్లయినప్పట్నుంచీ, భార్య మోజులో పడి ఆమెనెక్కడ అశ్రద్ధ చేస్తాడో అనే భయంతో, తన ప్రతి పనినీ అనుమానిస్తూ, 'రియాక్టివ్ డిప్రెషన్'కి లోనయి, తనని బాధపెడ్తోంది.

భార్య-చిన్నతనం నుంచీ పెంచుకొస్తున్న అహంకారంతో మొండిగా తయారై, ఈరోజు 'హిస్టీరికల్ పెర్సనాలిటీ డిసార్డర్'లో బాధపడ్తూ, తనని మానసిక హింసకు గురిచేస్తోంది.

కొడుకు-మూర్ఖురాలయిన తల్లి నుంచి ఎంత కావలిస్తే అంత డబ్బు చేతికి అందుతూండడంతో చెడు అలవాట్లకు లోనయి, సిగరెట్లు తాగుతూ జూదం బాగా మరిగి, ఇప్పుడొక 'సైకోపతిక్ గాంబ్లర్'గా మారిపోయి, తన కడుపులో చిచ్చుపెట్టాడు.

ముగ్గురూ తన నాశనం కొరకే సృష్టించబడ్డారా అన్నట్టు ప్రవర్తిస్తారే గాని, పెరటి చెట్టు మందుకు పనికి రాదన్నట్టు తన వైద్యానికి దొరకరు. ఇటువంటి కేసులు అనేకం నయం చేసి, చాలా కుటుంబాల్లో జ్యోతులు వెలిగించాడు తను. కానీ, తన యింట?! అంధకారం - గాఢాంధకారం - మృత్యు దేవత తలుపు ఎప్పుడు తట్టుతుందా అనే ఎదురు చూపే మిగిలింది. తిరిగిన ఏ విహార స్థలం, దర్శించిన ఏ పుణ్యక్షేత్రం తన మనసుకి ఆనందాన్ని కలిగించడం లేదు - తన బ్రతుక్కి ఓ పరమార్థాన్ని చూపించడం లేదు. బహుశా తన జీవిత ప్రస్థానంలో యిదే ఆఖరి మజిలీ ఏమో...!

చక్రవర్తి అస్థిమితంగా పచార్లు చేస్తూ, కాంపౌండు లోకి వస్తూన్న రిక్షా చప్పుడు విని, ఆగి అటు చూశాడు.

రిక్షాలోంచి ఓ ముసలావిడ, ఓ యువకుడు దిగారు. యువకుడి వాలకం వింతగా వుంది. రిక్షా దిగడమే అసహజంగా దిగాడు - దిగుతూనే చిన్న పిల్లాడిలా 'అమ్మో, వాన, చలి' అంటూ, వరండాలోకి గెంతాడు. ముసలావిడ తలమీంచి కొంగు కప్పుకుని, రిక్షావాడికి డబ్బులు యిచ్చి, వరండాలోకి వెళ్లారు. చలికి ముడగ దీసుకుని కునికిపాట్లు పడ్తూన్న గుమస్తా ఉలిక్కిపడి లేచి, రిజిష్టరు అందుకున్నాడు. వర్షాకాలం కావడంతో భద్రాచల రాముడ్ని దర్శించే యాత్రికుల సంఖ్య అంతగా లేక కాటేజీలన్నీ ఖాళీగా వున్నాయి.

ముసలావిడని వివరాలు అడిగి వ్రాసుకుని, డబ్బు తీసుకుని, వాళ్లతో బాటు పైకే వచ్చాడు గుమస్తా. ముసలావిడ మెట్లెక్కిన శ్రమకి కొద్దిగా ఒగుర్చుతూనే రామనామస్మరణ చేసుకుంటూ వస్తున్నారు. ప్రక్కన యువకుడు వీపుకు ఎత్తుకున్న సామానుతో అదో వింత ఆనందానికి లోనవుతూ, వెర్రి చూపులు చూస్తూ, గెంతుతున్నట్లు నడుస్తు వస్తున్నాడు. అతన్నే గమనిస్తూ వచ్చిన గుమాస్తా అతని వైపు వింత వింతగా చూసి చూసి, ఏదో అర్థమయినట్టు 'ప్చ్' అని నిట్టూర్చి, రూము తాళం తీసి, లైట్లు వేసి, ఈ రూములు మీకు సౌకర్యంగా వుంటాయి మామ్మగారూ. నేను క్రిందే వుంటా, ఏమైనా కావలిస్తే అడగండి' అని వెళ్లిపోయాడు.

అంతా గమనిస్తున్నాడు చక్రవర్తి.

ఆ యువకుడికి ముప్ఫయి ఏళ్లుండవచ్చు. అంటకత్తెర వేసిన పొట్టి జుట్టు, అక్కడక్కడ తెగీ తెగని గెడ్డం, జారిపోతున్నట్లున్న పొడుగు చేతుల చొక్కా, పైజమా... అనవసరపు నవ్వు, వింత చూపులూ... 'పాపం-మెంటల్ రిటార్డేషన్' అనుకున్నాడు చక్రవర్తి. ముసలావిడ, అతను లోపలికి వెళ్లారు.

చక్రవర్తిని మళ్లీ అతని సంసారపు సభ్యులు చుట్టు ముట్ట బోతుండగా, మామ్మగారు కూజాతో బయటకొచ్చి, క్రిందకు వెళ్లబోతూ చక్రవర్తిని చూసి, "మంచినీళ్లు క్రిందనే వుంటాయి గదండీ బాబూ?" అన్నారు.

"అవునమ్మా-క్రింద నుంచి కుర్రాడు తీసుకొస్తాడు. కాని వాడినిందాకే నేనే బయటకు పంపించాను. ఎందుకూ, నీళ్లు వాదగ్గరున్నాయి.



సాయంత్రం పట్టినవే. తీసుకోండి'' అంటూ తన రూములోంచి కూజా తీసుకొచ్చి, ''పదండి మీ రూములో పెడ్తాను'' అంటూ వాళ్ల రూములోకి నడిచాడు.

''అయ్యోయ్యో, మీకెందుకు బాబూ శ్రమ'' అంటూనే చక్రవర్తి నమ్రతకు సంబరపడుతూ వెనకనే వచ్చిన మామ్మగారు, ''ఈ ప్రక్క రూములోనే వుంటున్నారా బాబూ మీరు - మీరొక్కరేనా, యింకా మీ వాళ్లెవరైనా వున్నారా బాబూ?'' అనడిగారు.

వేనొక్కడ్నేనండీ - ఆఫీసు పని మీదొచ్చాను'' అని అబద్ధమాడాడు చక్రవర్తి.

''అలాగా బాబూ! మీ భోజనం కూడా యింకా అవలేదనుకుంటాను. రండి. పులిహోర తెచ్చాను - కొద్దిగా మాతో బాటు మీరూ తిందురు గాని'' అంటూ ఆవిడ గబగబా సంచీలోంచి ప్లేట్లు, గిన్నెలు తీసి వడ్డిస్తూంటే - కరువయిపోయిన ఆప్యాయత అందే సరికి తన్మయుడవుతూ, సిగ్గుపడుతూ, ''మీరిద్దరూ తినండమ్మా - నేను హోటల్‌కి...'' అని అంటూండగానే, ''ఏవుంది బాబూ - ఒక్క గుప్పెడు పులిహోరే'' అంటూ ఆవిడ గబగబా వడ్డించి, ''రా నాన్నా కిష్టయ్యా'' అని పిలిచారు.

''ఇదుగో అయిపోయిందమ్మా'' అంటూ క్రింద కూర్చుని చేస్తున్న పని పూర్తి చేసి, ''ఇది ఎలా వుందండి మామయ్య గారూ?'' అంటూ ఆ యువకుడు చూపించిన బొమ్మని చూసి నిర్ఘాంతపోయాడు చక్రవర్తి. అది తన బొమ్మే!! 'ఇంత అమాయకుడుగా, ఇంత వెర్రివాడులా కనపడే ఈ యుకుడు...ఇంత మంచి ఆర్టిస్టా?!...సో హి ఈజ్ ఏన్ ఇడియాట్ సావంట్!'

''ఎక్సలెంట్ - వెరీ గుడ్'' అన్నాడు చక్రవర్తి, అతని భుజం తడ్తూ.

అంతే! అతను ఆనందంతో గెంతులు వేశాడు, ''వెరీగుడ్ - వెరీగుడ్'' అంటూ. అతని ఆనందం చూసిన ఆ తల్లి ముఖంలో తృప్తి.

''మరికొంత...కొద్దిగానే...ఈ కొంచెం...'' అంటూ ఆవిడ ఆప్యాయంగా వడ్డిస్తూంటే కాదనలేక, పులిహోర కడుపునిండా తినేసాడు చక్రవర్తి. తినడమయ్యాక, ''నాకు నిద్దరొస్తోంది బాబూ'' అంటూ ఆ యుకుడు పడుకున్నాడు.

వాడివైపొకసారి ప్రేమగా, జాలిగా చూసి, ''వాడు మా అబ్బాయి బాబూ. పేరు కిష్టయ్య. అమాయకుడు. వయస్సు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదు. చిన్నప్పటి నుంచీ మందకొడిగానే వున్నాడు. అందుకనే వాళ్ల నాన్న నన్ను వదిలి పెట్టేసారు. లేకలేక చాల్నాళ్లకు కలిగిన బిడ్డ వాడు అమాయకుడయినా, తెలివయిన వాడయినా నాకు రాజ్యాలేలే రాజుతో సమానమేగా బాబూ. వీడు వెర్రి వాడుగా చిన్నప్పుడే బయటపడ్డంతో, ''వీడితో జీవితాంతం మనం వేగలేం. వీడు బతికుండీ కూడా ఎవ్వరికీ ప్రయోజనం లేదు. వీడ్ని వదిలించుకుందాం''

అన్నారు వీళ్ల నాన్న. నా ప్రాణం పోయేదాకా వీడు నాతోనే వుండాలన్నాను. అంతే - నన్నే వదిలిపెట్టేసి, మరో పెళ్లి చేసుకు వెళ్ళిపోయాడా మారాజు. వీడిలోనే సర్వస్వాన్నీ చూసుకు బతుకుతున్నాడు. కన్నతల్లే కాదంటె బిడ్డ గతేమవుతుంది బాబూ? నా కొడుకు వెర్రివాడే కావొచ్చు, కాని దుర్మార్గుడు కాదుగా! అఖండమయిన తెలివితేటలుండీ పది మందికీ కష్టం కలిగించే వాళ్లు ఎంతమంది లేరు బాబూ? నా బాబెవరకీ కష్టం కలిగించడం లేదు. తన బతుకేదో తను బతుకుతున్నాడు. కాని, వెర్రి వెధవ - నా తదనంతరం ఏమవుతాడోననేదే నా బాధ బాబూ. ఈ భద్రాచల రాముడూ, ఆ గోదావరి తల్లీ నా బాబు భవిష్యత్తుకు ఓ మార్గం చూపించి, ఆశీర్వదిస్తారని తీసుకొచ్చాను'' అంటూ, కళ్లొత్తుకున్నారు.

''బాధ పడకండమ్మా - వీడికు మేలు జరుగుతుంది'' అన్నాడు చక్రవర్తి.

ఒక్క పావుగంటలో తయారై వస్తాను'' అన్నాడు చక్రవర్తి ఉత్సాహంగా—

పడవ ప్రయాణం చాలా హాయిగా వుంది— ఉరకలు వేస్తూ పరుగిడుతూన్న గోదావరి మీద సన్నని జల్లు కూడా పడుతుండడంతో వాతావరణం చాలా ఆహ్లాదంగా వుంది. తెల్లటి గోదావరికి ఇరుప్రక్కల నల్లటి ఒడ్లు, వాటి పైన పచ్చటి గడ్డి, ఆ పైన బొమ్మరిళ్ల లాంటి పాకలు,... పడవని ఒరుసుకు ప్రవహిస్తున్న గోదావరి, అప్పుడప్పుడు గాలికి లోపలికి కొడ్తున్న చిరు జల్లూ......

బయట బల్లమీద కూర్చొన్న బైరాగి ఒకడు, ''తెలిసీ తెలియక నీవు చెడిపోకే మనసా — నీ తలపు రాముని పైన నిలుపవలె మనసా'' అటూ పాడుతున్నాడు. మామ్మ గారు తన జీవిత అనుభవాల్ని గుర్తు తెచ్చుకు చెబ్తూంటే — ఆ అనుభవాల్ని మించిన చదువు లేదనిపిస్తోంది.




చిన్న పొద్దున్న......

ఎప్పటిలాగే పీడించే ఆలోచనలతో సరిగ్గా నిద్రపట్టక మంచం మీద దొర్లుతున్నాడు చక్రవర్తి అస్థిమితంగా

ప్రక్క కాటేజి లోంచి పాట వినిపించింది, తెల్లవారు జామున.

'అమ్మా సీతమ్మా - మాయమ్మా ముద్దులగుమ్మా
అమ్మా బంగారు బొమ్మా లెమ్మా
అమ్మారో ఇమ్ముగ అరుణోదయంబయ్యె
అమ్మలగన్నమ్మ లెమ్మా - తెల్లవారు వచ్చెను...

మధురమైన పాటతో బాటు తలుపు చప్పుడు కూడా అయితే తలుపు తీసాడు చక్రవర్తి - మామ్మ గారు! ''ఏమనుకోకండి బాబూ, నిద్ర లేపినందుకు. ఏం లేదూ, ఇప్పుడు ఆరు గంటలకి స్టీమరుంది. మేమిద్దరం కూనవరం వరకు పోయి రావాలని తయారవుతున్నాం. గోదావరి మీద పడవ ప్రయాణం చాలా హాయిగా వుంటుంది. కిష్టయ్య సరదా పడుతున్నాడు. మీరు గానీ ఇష్టపడతారేమో నని...

''తప్పకుండానమ్మా. లేపినందుకు చాలా థేంక్సు.

''ఇది ఎలా వుందండి మామయ్య గారూ?'' — కిష్టయ్య అందించిన కాగితం అందుకొని, దాని మీద బొమ్మని చూసి, ఆశ్చర్యపోయాడు చక్రవర్తి. కళ్లకు కనిపిస్తూన్న ప్రకృతిని అంతటినీ అందులో పొందు పరచాడు కిష్టయ్య. అన్నింటా అమాయకంగా కనిపించే ఈ 'ఇడియాట్ సావంట్'లలో ఏదో ఒక అద్భుతమైన కళ వుంటూ వుంటుంది. అనన్య సామాన్యంగా ఆ కళని వాళ్లు ప్రదర్శిస్తూంటారు. ఇంతటి కళనిచ్చిన ఆ సృష్టికర్త వీళ్లనింత అమాయకులుగా ఎందుకు సృష్టిస్తాడో?!

'వెర్రికొడుకు కోసం తాళి కట్టిన భర్తనే వదులుకుని, ధైర్యంగా జీవితాన్ని నెట్టుకొస్తూన్న మామ్మ గారి జీవితం లోంచి తను చాలా నేర్చుకోవచ్చు. నాకు తల్లీ, భార్య, కొడుకే కాకుండా ఇంకా చాలా ప్రపంచం వుంది'— మెదడులో కొత్త ఆలోచనలు 'నాకెందుకో జీవితం మీద ఆశ చిగుర్లు వేస్తోంది'

## హేమకాంత-కాళిదాసు

కాళిదాసు హేమంత ఋతువర్ణనం చేస్తూ ఆ సమయంలో ప్రౌఢలయిన స్త్రీలు ఎలా వ్యవహరిస్తారో అక్షరాల అద్దంలా ఒకచోట యిలా చూపించాడు.

"గాత్రాణి కాలీయక చర్చితాని
సపత్రలేఖాని ముఖాంబుజాని
శిరాంసి కాలాగురు ధూపితాని
కుర్వన్తి నార్యః సురతోత్సవాయ!"

స్త్రీలు తమ శరీరాలకి వక్కని పసుపుతో మెరుగులు పూసుకొన్నారు. ముఖాలకి మకరికాది పత్రరచనలు వేసుకున్నారు. తలవెంట్రుకలకి అగరు పొగ వేసుకొని శృంగార క్రీడకు సంసిద్ధు లవుతున్నారు.

— ఋతు సంహారం 4-5

అనుకున్నాడు చక్రవర్తి.

ఆ రోజు...

ఒత్తిగిల్లి పడుకొని ఆలోచిస్తున్న చక్రవర్తి, బయట మాటలు వినిపిస్తూండడంతో చెవులు రిక్కించాడు.

"అమ్మా, మామయ్య గార్ని లేపుదామా?"

"పడుకోనియ్యరా పాపం— రాత్రి పొద్దుపోయాక పడుకున్నారూ"

"మామయ్య గారూ! మేం గోదావరి స్నానానికి వెళ్తున్నాం. మీరు నిద్ర లేచాక రండి" అని ఒక చిన్న కేక పెట్టి, తల్లితో బాటు మెట్లు దిగాడు రాజా.

మెలకువగానే వున్న చక్రవర్తి ఆ మాటలకు నవ్వుకొని, నెమ్మదిగా ఒళ్లు విరుచుకుంటూ లేచాడు.

గబగబా కాలకృత్యాలు తీర్చుకొని, గోదావరి ఒడ్డుకు చేరుకున్నాడు. దేవాలయంలోంచి మంగళ వాయిద్యాలు, చిరు గంటలూ వినిపిస్తున్నాయి. ఆకాశం ఆ రోజు పూర్తి తెరిపిచ్చింది నాలుగు రోజుల ముసురు తర్వాత. పావురాళ్ల గుంపొకటి పెద్ద పని వున్నట్లు సామూహికంగా గోదావరి అవతలి ఒడ్డుకు ఎగిరి, దిగబోయి, అంతలోనే మనసు మార్చుకొని పైకి లేచి, అర్ధ వృత్తాకారంలో సుశిక్షితులైన సైనికుల బెటాలియన్‌లా క్రమపద్ధతిలో వెనుతిరిగి, రివ్వున వచ్చి, గోపురం మీదుగా ఎటో ఎగిరిపోయింది. గొల్లవాళ్ల పిల్లకాయలు ఓ అరడజను మంది గోచీలు కూడా లేకుండా ఒడ్డున ఇసుకలో ఆటలాడుతూ, మధ్యమధ్యలో గోదావట్లో పడ్తున్నారు వాళ్ల ప్రపంచమే వాళ్లది. రాత్రి కూడా కొద్దిగా వాన పడడంతో, ఇసుకలో నడుస్తూంటే బుస్ బుస్ మని ధ్వని వస్తోంది. చెప్పుల్లోకి తడి ఇసుక దూరి కిత కితలు పెట్టినట్లుగా వుంది. రేవుకి కొంచెం దూరంలో ఆగి, గోదావరిని చూపానినంతమేర తన్మయుడై చూస్తున్నాడు చక్రవర్తి.

మామ్మగారు ముఖానికి పసుపు మెత్తుకొని, రేవులో దిగారు.

కిష్టయ్య 'అమ్మో చలి' అంటూ, ఆవిడ పిలుస్తున్నా వినకుండా దూరంగా పరుగెడ్తున్నాడు. అటు ప్రక్కగా స్నానం చేస్తూన్న ఆడవాళ్లు అతన్ని చూసి నవ్వుతున్నారు. మామ్మగారు జుట్టు ముడి విప్పుకొని, వెనక్కి నీటి మీదకు విసుర్తూ మోకాళ్ల మీద నీట్లో కూర్చొనేసరికి, వడిలో విరిగిపడ్తూన్న అలలమీద ఆమె జుట్టూ కదుల్తుంటే, గోదావరి తల్లి అలల అంచులకు వెండిపూత పూసినట్లుంది. మెడ వరకూ నీట మునిగి వుండి, ఇటు తిరిగిన ఆమెను చూస్తుంటే, తల్లి గోదావరి ఆమె రూపంలో భక్తులకు దర్శనమిస్తోందేమోనన్న భ్రాంతి కలుగుతోంది.

అప్రయత్నంగానే చక్రవర్తి ఆమెకు నమస్కరించాడు.




మళ్ళీ పిలిచారావిడ కిష్టయ్యని స్నానం చేయమని. 'వాడు రానంటూ మారాం చేస్తున్నాడు. ఆవిడ లేచి, యింకొంచెం లోపలికి నడిచి, "రా నాన్నా — అస్సలు చలి లేదూ" అని పిలిచారు. కిష్టయ్య వెళ్లలేదు.

ఆవిడ ముక్కు మూసుకొని, 'బుడుంగు'మని మునిగి లేచి, కొడుకుని చూసి ఉత్సాహం కలిగిస్తూ నవ్వారు. అలా ఆవిడ మునిగి లేచేసరికి, ఆనందం పట్టలేక కిష్టయ్య ఆనందంతో చప్పట్లు కొడ్తూ నవ్వాడు గానీ, నీట్లోకి మాత్రం దిగలేదు.

వాడి ఆనందం చూసేసరికి ఆమె గుండె పొర్లింది.

మళ్లీ మునిగి లేచారు.

ఆనందంగా నవ్వుతూ, "ఇంకోసారమ్మా" అనరిచాడు. కార్తీకంలో రెల్లుపొదలా కళ కళలాడి పోతున్న కొడుకు ముఖారవిందాన్ని అలాగే చూడాలని పువ్విళ్లోరింది కాబోలు, ఆవిడ మళ్లీ మళ్లీ మునగ సాగారు... కిష్టయ్య పొర్లిపొర్లి నవ్వుతూనే వున్నాడు...

ఆవిడ మళ్లీ... మ... ళ్లీ... మ...

ఉలిక్కిపడ్డాడు చక్రవర్తి!!

ఏమయి పోతున్నారావిడ...?!

నేలమీద ఆవిడ కాళ్ల పట్టు తప్పతున్నట్లున్నాయి ... ప్రక్కకు ఒరిగిపోతున్నారు... ఒరిగి పోవడమే కాదు... అలలతో బాటు అటు వైపు జరిగి పోతున్నారు కూడా... అందులో మాంఛి వీడి మీదుంది గోదావరి.

"మామ్మగారూ" అంటూ అటు పరుగెత్తాడు చక్రవర్తి.

అప్పటికే ఆవిడకు కాళ్ల పట్టు జారిపోయింది... కొట్టుకు పోతున్నారు...

చక్రవర్తి గోదావట్లో దూకాడు... కాలాని నంత మేర బలంగా అడుగులు జరిపి... ఆ పైన శక్తి కొద్దీ తేరుకొని... ఏమి జరుగుతోందో గ్రహించి... నీటి మీద చేతులు తప తప కొడ్తూ, నిలవలేక, హతాశురాలై ఇటు చూసి... "కిష్టయ్య— రావొద్దు" అంటూ అరవబోతూ... నీళ్ల మింగి... మునిగారు.

కంగారుగా తల తిప్పి చూశాడు చక్రవర్తి —

తల్లి కొట్టుకుపోవడం కిష్టయ్య గమనించి నట్టున్నాడు...... "అమ్మా" అంటూ పెడబొబ్బ పెట్టి, నీట్లో దూకి, పడబోయి సర్దుకొని, లోపలికి వచ్చేస్తున్నాడు. "కిష్టయ్యా నువ్వు రావొద్దూ..." అని కేక పెట్టి, ఆవిడ వైపు సాగాడు చక్రవర్తి.

అలలు ఆమెను మళ్లీ పైకి లేపాయి — ఉక్కిరి బిక్కిరి నుంచి కొద్దిగా తేరుకుంటూ, "కిష్టయ్యా — రాకూ" అంటూ అరిచారు మళ్లీ...

మతిపోతోంది చక్రవర్తికి... "కిష్టయ్యా — నువ్వక్కడేవుండూ - అమ్మని తీసుకొస్తానూ" అని అరిచాడు గానీ, ... వాడు వినిపించుకొనే స్థితిలో లేదు —పెద్దగా ఏడుస్తూ, నీట్లో బలంగా అడుగులు వేస్తూ, నీటిమీద చేతులు కొడ్తూ, లోపలి కొచ్చేస్తున్నాడు...

మామ్మగారు మూడవసారి తేలారు... శక్తి కొద్దీ నీళ్లని బయటకు ఉమ్మి, అతి ప్రయత్నం మీద చేతులు రెండూ పైకెత్తి చక్రవర్తికి జోడించి, "కిష్టయ్యని... చూడండి... మ...హా...ప్ర...భో... " అంతే- సూర్యుడు అస్తమిస్తున్నట్లు, ఆవిడ జోడించిన చేతులు నీట్లోకి క్రమేపీ మునిగిపోయాయి — మరి పైకి రాలేదావిడ.

ఊహించని, తట్టుకోలేని ఈ పరిణామానికి నిర్ఘాంత పోయిన చక్రవర్తి — పొంగి వస్తున్న దుఃఖాన్ని అదుపు చేసుకోలేక, కడుపు చించుకు "అమ్మా" అని అరిచి, దిగులుగా వెనుతిరిగి - కాళ్ల తేలిపో తూండగా నీళ్ల మింగేస్తున్న కిష్టయ్యని పొదివి పట్టుకొని, ఒడ్డుకు తీసుకొచ్చి, గోదావరి వైపే అచేతనుడై చూస్తూ వుండిపోయాడు.

జరిగిన సంఘటనని గమనించిన ఓ నలుగురయిదుగురు దూరాన్నుంచి పరుగెత్తుకొచ్చారు గాని - మంచి ఉరవడితో ప్రవహిస్తున్న గోదావర్లో అప్పటికే వెయ్యి దాటిపోయారని గ్రహించి, బొమ్మల్లా నిలబడి పోయారు.

"అమ్మా... మా అమ్మేదీ?!" అంటూ కిష్టయ్య కింద పడి పొర్లుతున్నాడు.

కొయ్యబారిపోయి నిలబడివున్నాడు చక్రవర్తి. జరిగినది కలో, నిజమో బోధ పడటం లేదు... ఏమిటీ పరిస్థితి...?! తనని గంగపాలు చేసుకోవ డానికీ, వెర్రివాడ్ని ఒంటరి వాడ్ని చెయ్యడానికేనా మామ్మగారు భద్రాచలం వచ్చిందీ?!

చెంపలమీదుగా వెచ్చని కన్నీరు కార్చుతూ, 'ఏమిటి తల్లీ ఇదీ' అంటూ గోదావరి వైపు చేతులు జోడించి చూస్తూండిపోయాడు— అలా కొంతసేపు ఆ ప్రశాంత గంభీర గోదావరిని చూసేసరికి అతనికి ఏదో బోధపడ్డట్లయ్యింది. ఈ జగన్నాటకంలో మామ్మగారి పాత్ర పూర్తయ్యింది... ఇంక తను నిర్వహించవలసిన అసలు పాత్ర ముందుంది... ధృఢ నిశ్చయంతో కిష్టయ్య చెయ్యిపుచ్చుకొని లేపి, భుజం చుట్టూ చెయ్యి వేసి, గట్టిగా అదుముకున్నాడు చకవర్తి. ఆ పైన "వెళ్దామా నాన్నా" అన్నాడు.

"ఎక్కడికీ - మరి అమ్మో?" అనడిగాడు కిష్టయ్య.

"అమ్మవాళ్లమ్మ ఒడిలోకి వెళ్లింది బాబూ. ఇక నీకు నేనే అమ్మని. నువ్వు నాకు... అన్నీనూ.

ఒక్కసారిగా కిష్టయ్య చక్రవర్తి గుండెలకు కరుచుకుపోయి బావురమన్నాడు.

వెచ్చని కన్నీటితో వాడికి అభిషేకం చేసాడు చక్రవర్తి.

గోదావరి తల్లి గుండె పొర్లింది—

ఆమె ఏడుస్తూనే నవ్వింది.

నవ్వుతోనే ఆశీర్వదించింది, "కిష్టయ్యా! ఇన్నాళ్లూ మీ అమ్మ కళ్లల్లో ప్రేమని చూశావు — ఇప్పట్నుంచీ డాక్టరు గారి కళ్లల్లో నీ విశ్వ రూపాన్ని చూసుకుంటావు."

చక్రవర్తికి గుండెలకు సోకినట్లుంది తల్లి గోదారి ఆశీర్వచనం - కిష్టయ్యని గుండెలకు మరింత గట్టిగా అదుముకున్నాడు. ●

## సిల్హౌట్

సిందూరపు బంతిలా
మెల్ల మెల్లగా
క్రిందికి దిగుతూ సూర్యుడు
కనకాంబరం రంగు
పిచికారిలా జిమ్ముతూ
నీటిమీద.
తరంగాల హోరు
ఎగిరెగిరి విరిగి విరిగి
తుంపుర్లు తుంపుర్లుగా
తళతళ మెరుస్తూ.
ఎన్నెన్నో విన్యాసాలతో
గూళ్ళకు వేగంగా సాగే విహంగాలు
డిజైన్లు అల్లుతూ.
సుదూరంలో నిద్రిస్తున్న ఏనుగులాంటి
నున్నటి కొండ అంచుపై
భానుని కిరణాలు జిగేల్మనిపిస్తూ
వజ్రాల మాలలా.
బంగారు మలామా పూసుకున్న
ప్రకృతి పరవశంతో పరిమళిస్తూ.
పువ్వులుగా వికసించే
పరుచుకునే నిశ్శబ్దం.
దూరంగా అక్కడెక్కడో
రెండు పడవలు రెపరెపలాడే
తెరచాపలతో.
లేత లేత నీడల ముగ్గులు
ఎటునుంచో గాలిలో తేలుతూ వచ్చే
జానపద గీతం.
సంధ్యారాగంలో
సిల్హౌట్!

-కొడిమెల శ్రీరామమూర్తి